# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


బుధవారం WEDNESDAY 21.5.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA Supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 326 ‖ వెల (Price) రూ.6.50

నవమి | బుధవారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-43. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి రాత్రి 1-12 వరకు. నక్షత్రం: శతభిషం సాయంత్రం 6-59 వరకు. వర్జ్యం: రాత్రి 1-02 నుంచి రాత్రి 2-33 వరకు. రాహుకాలం: పగలు 12-12 నుంచి పగలు 1-50 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-46 నుంచి పగలు 12-38 వరకు. అమృతకాలం: పగలు 11-56 నుంచి పగలు 1-29 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## వేగంగా నైరుతి




నాలుగైదు రోజుల్లోనే కేరళను తాకే అవకాశం

2009 తర్వాత ముందుగా రావడం ఇదే తొలిసారి

› 3

## మళ్లీ కరోనా కలవరం!



దేశంలో పెరుగుతున్న కేసులు

ముంబైలో ఇద్దరి మృతి

ప్రస్తుతం 257 యాక్టివ్ కేసులు

ఆందోళన అక్కర్లేదన్న ప్రభుత్వం

› 7



• మన కాళేశ్వరంపై పెనుకుట్ర

# తెలంగాణను ఎండబెట్టి..

# గోదారిని కొల్లగొట్టి!

## నదుల అనుసంధానం పేరిట సరికొత్త నాటకం

**తెలంగాణపై మరో పెను కుట్రకు తెర లేచింది.**
**గోదావరిపై మరో కుతంత్రానికి రంగం సిద్ధమైంది.**

ఆరు దశాబ్దాలపాటు సాగునీరు అందక వలసల పాలైన తెలంగాణ.. స్వరాష్ట్రంలో కాస్త ఊపిరి పీల్చుకోకముందే మన నీటిని కబళించే మహా కుట్రకు పథకరచన మొదలైంది. పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణపై కుట్రలకు విరామం ఇచ్చిన మస్తిష్కాలు మళ్లీ ఇప్పుడు కుతంత్రాలకు పదును పెడుతున్నాయి. గోదావరి జలాలనూ శాశ్వతంగా తెలంగాణకు దూరం చేసేందుకు గూడుపుఠాణీ చేస్తున్నాయి.

> నాడు సమైక్యపాలకులు నీళ్లు తరలించుకుపోతుంటే గంగిరెద్దుల్లా తలాడించిన వాళ్లు.. తెలంగాణ ప్రాజెక్టులను దశాబ్దాలపాటు ఎండ బెడుతుంటే గుడ్లప్పగించి చూసినవాళ్లు.. వలసవాదుల జలదోపిడీకి హారతులిచ్చి, తిలకం దిద్దినవాళ్లు.. తాబేదార్లుగా ఉన్నవాళ్లు, ప్రాంత ద్రోహులుగా మిగిలినవాళ్లు.. వేర్వేరు పార్టీల్లో చేరి ఇప్పుడు మళ్లా అవే కుట్రలకు మద్దతిస్తున్నారు.

తమిళనాట ఓట్ల పంట పండించేందుకు ఓ జాతీయపార్టీ వేసిన ఎత్తుగడకు తెలంగాణ బలి కాబోతున్నది. మన చేలకు పారాల్సిన గోదావరి జలాలు.. కావేరి కడుపు నింపనున్నాయి. తెలంగాణకు ఉరితాడు బిగించే గోదావరి-బనకచర్ల పథకానికి కేంద్రం రూ.3 వేలకోట్ల నిధులిచ్చేందుకు సిద్ధమైంది. అదే జరిగితే తెలంగాణ లైఫ్‌లైన్ అని కేంద్రమంత్రులే పొగిడిన కాళేశ్వరం కింద పదేండ్లు ఉప్పొంగిన గోదావరి జలసిరుల స్వర్ణయుగం ఇక ముగిసిపోనున్నది. మేడిగడ్డ బరాజ్‌లో ఒక్క పిల్లర్ కుంగడాన్ని ఆసరాగా చేసుకొని రాజకీయ దుర్నీతితో కాళేశ్వరాన్నే పడావు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. సొంత రాష్ట్రపు గొంతుకోతకు వంతపాడుతున్నది. శాశ్వతంగా బరాజ్‌ను వినియోగంలోకి రాకుండా చూసే క్రమంలో గోదావరి-కావేరి అనుసంధానానికి సాయపడుతూ తెలంగాణ సాగును శాశ్వత దుర్భిక్షంలోకి నెడుతున్నది.

> ఇంతకీ పోరాడి తెలంగాణ తెచ్చుకున్నదెందుకు?
> పస్తులుండి, పట్టుబట్టి ప్రాజెక్టులు కట్టుకున్నదెందుకు?
> ఈ నేలను బీడు పెట్టి.. పొరుగుకు నీళ్లు పారిచ్చేందుకా?
> రాజకీయ కుటిలనీతికి రైతును, రాష్ట్రాన్ని బలిపెట్టేందుకా?
> తెలంగాణ సమాజం వేసుకోవాల్సిన ప్రశ్న ఇది!!


- **మన నీళ్లపై మరో కుట్ర.. ఢిల్లీ నుంచి హైదరాబాద్ వయా అమరావతి!**
- **చక్రం తిప్పుతున్న చంద్రబాబు.. తెరవెనక నుంచి ఆడిస్తున్న కేంద్రం**
- **గోదావరి-బనకచర్ల లింక్‌కు 3 వేల కోట్లు కేటాయించేందుకు సమ్మతి**
- **తెలంగాణ ప్రయోజనాలు వదిలేసి వంతపాడుతున్న కాంగ్రెస్ సర్కార్**
- **రాజకీయ దుర్నీతితో రాష్ట్రాన్ని, రైతాంగాన్ని బలిపెట్టేందుకు సిద్ధం**
- అందులో భాగంగానే వరదాయినిపై వైఫల్య ముద్ర
- మేడిగడ్డ బరాజ్‌ను బలిపీఠంపైకి ఎక్కిస్తున్న వైనం
- అది లేకుంటే నేరుగా పోలవరానికి ప్రాణహిత నీళ్లు
- ఉమ్మడి ఏపీలో 6 దశాబ్దాల పాటు అదే కుట్ర అమలు
- ఆ విష వలయాన్ని ఛేదించి మేడిగడ్డను కట్టిన కేసీఆర్
- పిల్లర్ కుంగిన సాకుతో శాశ్వతంగా అడ్డు తొలగింపు!
- బాబు జీబీ లింక్ ప్రాజెక్టుకు ఏడాదంతా నీటి లభ్యత
- పనిలోపనిగా తమిళనాడుకూ తరలించే కుతంత్రం
- లోక్‌సభ ఎన్నికల ముందే బీజేపీ ఇచ్చంపల్లి పన్నాగం
- బాబు రాకతో గోదావరి-బనకచర్ల-కావేరికి ప్రణాళిక
- ఇదే అంశంపై పలుమార్లు రేవంత్‌తో వెదిరె శ్రీరాం భేటీ
- కుట్రలు అమలైతే వట్టిపోనున్న కాళేశ్వరం ప్రాజెక్టు

### కాళేశ్వరమంటే..

అనేక నిర్మాణాల సమాహారం. పలు పాత, కొత్త ప్రాజెక్టుల సమూహం. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం.. మూడు పెద్ద బరాజ్‌లు! మూడు నదీగర్భ జలాశయాలు, 16 భూ ఉపరితల రిజర్వాయర్లు, 21 పంప్‌హౌస్‌లు, 20 లిఫ్టులు, 203 కిలోమీటర్ల పొడవైన సొరంగాలు, 1,531 కిలోమీటర్ల పొడవైన కాలువలు, ప్రపంచమే కనీవినీ ఎరుగని బాహుబలి మోటర్ల పంపుహౌస్‌లు ఇన్ని కలిస్తే దాని పేరు కాళేశ్వరం. దీన్ని ఒక్క ప్రాజెక్టు అనొద్దు. అది మిషన్ కాళేశ్వరం!

*(గుండాల కృష్ణ - మ్యాకం రవికుమార్)*

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/హైదరాబాద్, మే 20 (నమస్తే తెలంగాణ): ఆరు దశాబ్దాల పాటు తెలంగాణకు కృష్ణాజలాల్లో దుర్మార్గపు చిక్కుముళ్లు వేసిన కుతంత్రం.. ఇప్పుడు గోదావరి జలాలను శాశ్వతంగా దూరం చేసేందుకు గూడు పుఠాణీ చేస్తున్నది. కాళేశ్వరం పథకంలో భాగమైన మేడిగడ్డ బరాజ్‌లో ఒక్క పిల్లర్ కుంగడాన్ని ఆసరాగా చేసుకొని తెలంగాణపై ముప్పేట కుట్రలను ఉధృతం చేస్తున్నది. జాతీయ డ్యాం భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ)ను తెరపై పెట్టి అటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. మేడిగడ్డ పునరుద్ధరణ ఊసే లేకుండా శాశ్వతంగా బరాజ్‌ను వినియోగంలోకి రాకుండా చూసేందుకు ఇటు రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ ఉమ్మడి ప్రణాళిక అమలు చేస్తున్నాయి. తెలంగాణలో › 3వ పేజీలో




## కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

జూన్ 5న విచారణకు హాజరు కావాలని ఆదేశం › 2

**హరీశ్, ఈటల రాజేందర్‌కు సైతం నోటీసులు**

# అవి రాజకీయ నోటీసులు!



› 2

కాళేశ్వరంపై కక్షతోనే కాంగ్రెస్ దుర్మార్గం

పాలన చేతగాక సీఎం డైవర్షన్ నాటకం

మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఫైర్

రాజకీయ కక్షతోనే కేసీఆర్‌కు నోటీసులు: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

కాంగ్రెస్ కక్ష సాధింపునకు ఇది పరాకాష్ఠ: మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 502**


## మరో రైతు ఆత్మహత్య

దిగుబడులు రాక అవస్థలు

పెట్టుబడి కోసం 10 లక్షల అప్పు

తీర్చలేక బలవన్మరణం › 10

జనగామ జిల్లాలో విషాదం






# మంత్రులకు ముకుతాడు!

## అధికారుల సాయంతో సీఎంవో రిమోట్ పాలన

- **అనుకూలురైన అధికారులకే కీలక ప్రభుత్వ శాఖల బాధ్యత**
- **అమాత్యుల మాటను ఖాతరు చేయని ఆ శాఖల బ్యూరోక్రాట్లు**
- **సీఎంవో చెప్తేనే చేస్తామంటూ స్పష్టంచేస్తున్న శాఖాధిపతులు**
- **ఇరువురికీ పొసగక ఆయా విభాగాల్లో ఆగిపోతున్న పనులు**
- **ముఖ్య శాఖల్లో ప్రతి ఫైలూ ముఖ్యమంత్రి కార్యాలయానికే!**
- **అక్కడినుంచి వచ్చే ఆదేశాలతోనే ఉన్నతాధికారుల చర్యలు**
- **ఆయా శాఖల బిల్లులకూ అక్కడినుంచే అనుమతి రావాల్నట!**
- **నిర్ణయాలు తీసుకోలేనప్పుడు ఈ పదవులు మాకెందుకు?**
- **అనవసర జోక్యంపై అమాత్యుల్లో పెరుగుతున్న అసహనం**
- **తమ మాట అధికారులు వినకుండా చేస్తున్నారని ఆందోళన**



హైదరాబాద్, మే 20 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, మంత్రుల మధ్య సమన్వయం లోపిస్తున్నదా? మంత్రులు చెప్పన్న దానితో అధికారులు.. అధికారులు చెప్పున్నదానితో మంత్రులు విభేదిస్తున్నారా? ఆయా శాఖలపై పట్టుసాధించేందుకు కొందరు మంత్రులు తమకు నచ్చిన అధికారులను నియమించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయా? మరోవైపు మంత్రులు చెప్పిందల్లా చేస్తే రేపటి రోజు తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని అధికారులు భయపడుతున్నారా? అందుకే మంత్రులు చెప్పిన పనులు చేసేందుకు తటపటాయిస్తున్నారా? మంత్రుల శాఖల్లో అధికారులను సీఎంవోనే నియంత్రిస్తున్నదా? ఏం › 11వ పేజీలో



## అధికారులు.. స్థాయిని దిగజార్చుకోవద్దు

**సభలు, సమావేశాల్లో క్రమశిక్షణతో మెలగాలి**

**వ్యక్తిత్వాన్ని, హోదాను కించపరిచే పనులు మానండి**

**ప్రభుత్వోద్యోగులకు సీఎస్ రామకృష్ణారావు హెచ్చరిక**

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు.. ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, మే 20 (నమస్తే తెలంగాణ): బహిరంగ సభలు, సమావేశాల్లో హోదాను మరిచి వ్యవహరిస్తున్న ఐఏఎస్‌లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీఎస్ రామకృష్ణారావు హెచ్చరికలు జారీ చేశారు. హోదాను కించపరిచేలా, వ్యక్తిత్వాన్ని తగ్గించుకునేలా వ్యవహరిస్తే సదరు అధికారులపై › 3వ పేజీలో

## అందాలభామల వెంట మంత్రుల పరుగులు



**ప్రజా సమస్యలను పట్టించుకోకుండా సొల్లుకారుస్తూ తిరుగుతున్నరు**

**ఉగ్రవాదులా? మావోయిస్టులా? ఎవరు ప్రమాదకరమో కేంద్రం చెప్పాలి**

**ట్రంప్ ఆదేశాలను మోదీ పాటించడం అవమానకరం.. ఇదేనా దేశభక్తి?**

**సీపీఐ నేత నారాయణ ధ్వజం** › 12

**రాష్ట్రంలో పాత పథకాల సంగతేంది?**

**రాష్ట్ర కార్యదర్శి కూనంనేని ప్రశ్న**

## సిరిసిల్ల కలెక్టర్‌పై ఎన్‌హెచ్చార్సీ ఆగ్రహం



**కుక్కకాటు మరణాల నిరోధానికి తూతూ మంత్రపు చర్యలపై అసంతృప్తి**

**పిట్ట రామలక్ష్మి మృతి ఘటనలో అధికారుల నిర్లక్ష్యపు స్పందనపై ఫైర్**

**2 వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం**

హైదరాబాద్, మే 20 (నమస్తే తెలంగాణ) : రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝాపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయింది. మంగళవారం ఆయనకు నోటీసులు జారీ చేసింది. ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండాలో నిరుడు ఆగస్టు 2న అనారోగ్యంతో మంచంపై ఉన్న వృద్ధురాలు పిట్ట రామలక్ష్మిని వీధికుక్కలు చంపగా, ఈ ఘటనపై న్యాయవాది ఇమ్మనేని రామారావు ఫిర్యాదు మేరకు ఎన్‌హెచ్చార్సీ విచారణ చేపట్టింది. దీనిపై నివేదిక సమర్పించాలని 2024లోనే కలెక్టర్‌ను కోరింది. ఎన్‌హెచ్చార్సీ ఆదేశాలను కలెక్టర్ పాటించకపోగా అసమగ్ర నివేదిక పంపినట్టు కమిషన్ గుర్తించింది. కలెక్టర్ ఇచ్చిన నివేదిక నిర్లక్ష్యంతో › 3వ పేజీలో

# డాలస్‌లో రజతోత్సవ సంరంభం

**జూన్ 1న బీఆర్‌ఎస్ సిల్వర్‌జూబ్లీ, రాష్ట్ర అవతరణ వేడుకలు**

**అంబరాన్నంటేలా ఏర్పాట్లు చేస్తున్న టీ ఎన్నారై గ్లోబల్‌సెల్**

**తెలంగాణ ఆత్మను ఆవిష్కరిస్తాం: మహేశ్ బిగాల**




హైదరాబాద్, మే 20 (నమస్తే తెలంగాణ): అమెరికాలోని డాలస్ నగరం ఇటు రాష్ట్ర ఆవిర్భావ సంబురం.. అటు బీఆర్‌ఎస్ రజతోత్సవ సంరంభానికి ముస్తాబవుతున్నది. ఇందుకోసం డాలస్‌లోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో బీఆర్‌ఎస్ ఎన్నారై గ్లోబల్ సెల్ ఆధ్వర్యంలో అదిరిపోయే ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించిన బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవాలను ప్రవాస తెలంగాణ వాసులు తమ ఇంటి పండుగగా నిర్వహించేందుకు ఏర్పాట్లలో తలమునకలయ్యారు. జూన్ 1వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు (భారత కాలమానం ప్రకారం జూన్ 2వ తేదీ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం) బీఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకలు నిర్వహించాలని బీఆర్‌ఎస్ గ్లోబల్ ఎన్నారై సెల్ నిర్ణయించిన విషయం తెలిసిందే. పార్టీ రజతోత్సవాల నేపథ్యంలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్‌ఎస్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ గ్లోబల్ ఎన్నారై సెల్ సైతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ వాసులను బీఆర్‌ఎస్ రజతోత్సవాల్లో భాగస్వామ్యం చేస్తున్నది. ఖండాంతరాల్లో దాదాపు అన్ని దేశాల్లో ఉన్న బీఆర్‌ఎస్ ఎన్నారై విభాగాలు బీఆర్‌ఎస్ రజతోత్సవాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చాయి. అమెరికా, బ్రిటన్, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, మలేషియా › 3వ పేజీలో